

“ **మొక్కవోని వ్యక్తిత్వం ఆమెది.** నమ్మిన సిద్ధాంతం కోసం ఎవరికీ తలవంచని ధీరత్వం ఆమె సొంతం... విలక్షణ రాజకీయ జీవితం.. మొహంపై ప్రతీ క్షణం చెదరని చిరునవ్వు.. ఎంత ఎదిగినా అణకువగా ఒదిగి ఉండే అభ్యుదయభావం.. ఎంచుకున్న మార్గంలో వెనక్కి తిరిగి చూడకుండా.. ఓటమిని దరిచేరనీయకుండా చేసిన అపరచాణిక్యత...తన పదవినే ఇంటి పేరుగా మార్చుకున్న నేర్పరితనం.. ముక్కు సూటిగా మాట్లాడే మనస్తత్వం ఇవన్నీ కలగలిస్తే **కొల్లు పద్మ.** 2006 నుండి ఇప్పటివరకు హ్యాట్రిక్ ఎంపీటీసీగా రికార్డు సాధించడమంటే ఆమె ఎన్నికైన ప్రస్థానం అనితర సాధ్యమనే చెప్పాలి. తన రాజకీయ జర్నీలో కొండంత అండగా నిలుస్తూ వస్తున్న మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అడుగుజాడల్లో నమ్మిన వ్యక్తిగా.. అటు కుటుంబ సభ్యుల సహకారం.. గ్రామస్తుల ఆశీస్సులతో ఆమె రాజకీయ ప్రస్థానం ఒక గొప్ప విజయమనే చెప్పాలి. తన తోటి ఎంపీటిసి సమస్యలపై ప్రశ్నించే గొంతుగా.. బిసి సంఘం అభివృద్ధికి తన వంతు చేయూతనందిస్తూ.. ముందుకు సాగుతున్నారు కొల్లు పద్మ. నేడు ఆమె జన్మదినం సందర్భంగా కొల్లు పద్మ పొలిటికల్ జర్నీ.. అందివచ్చిన పదవులు.. అందుకున్న అవార్డులపై కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం..

## ఓటమి ఎరుగుని హ్యాట్రిక్

# టైగర్

## కొల్లు పద్మ

- రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నిలదొక్కుకుని తనదైనశైలిలో విజయబావుటా..
- 2006 నుండి ఇప్పటివరకు హ్యాట్రిక్ ఎంపీటీసీగా రికార్డు
- పంచాయతీని కుటుంబంలా చూసుకుంటూ ఆదర్శ ఎంపిటిసిగా ప్రశంసలు...
- ఎమ్మెల్యే వనమా అండ.. గ్రామస్తుల సహకారంతో ముందుకు...
- అవార్డుల గ్రహీత పద్మంలో వికసించిన పద్మ
- ఎంతో మంది మహిళలకు ఆదర్శమూర్తిగా గుర్తింపు...
- **నేడు కొల్లు పద్మ జన్మదినం సందర్భంగా కెరటం ప్రత్యేక కథనం..**



శామ్, జూలై01(కెరటం ప్రతినిధి)

**‘పదవులు, అధికారం కంటే సేవా భావం ఎంతో గొప్పది..’** ఈ మాటలు అన్నది మరెవరో కాదు.. సాక్షాత్తూ భారత దేశపు తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ.. మరొక సందర్భంలో నెహ్రూనే మాట్లాడుతూ పూలల్లో సువాసన, వ్యక్తులలో యోగ్యత దాచినా దాగవు.. అని చెప్పారు.. ఇక్కడ ఈ రెండు వాక్యాలు ఎందుకు చెప్పాల్సి వచ్చిందటే.. మానవ జీవితంలో ఎంతో విలువైన విషయాలుగా చెప్పుకునే ఈ జీవిత సత్యాలను తన జీవితంలో నిజం చేసి చూపించింది కొల్లు పద్మ. మహిళ అంటే పురుషుల కన్నా తక్కువేం కాదని నిరూపించి తనేంటో రుజువు చేసుకుంది. 2006 నుండి ఇప్పటివరకు హ్యాట్రిక్ ఎంపీటీసీగా రికార్డు సాధించారు. రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నిలదొక్కుకుని తనదైనశైలిలో వాటిని ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారు. ఆమె చేసిన కష్టానికి గుర్తింపు ఎంత మందిలో ఉన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



టైగర్ అని పిలుస్తారు. అది ఆమె ప్రత్యేకత. ఎంపీటీసీ కొల్లు పద్మ అని అంటే తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఎంపీటీసీ అనే పేరు తన ఇంటి పేరుగా మార్చుకున్నారు కొల్లు పద్మ. ఏదో ఒక రకంగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా నేనున్నా భరోసా ఇస్తుంటారు. ఎమ్మెల్యేలతో, మంత్రులతో, ఎంపీలతో, ఎమ్మెల్సీలతో, అధికారులతో కలివిడిగా ఉంటూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు. అటు రాజకీయంలోనే కాదు ఇటు కుటుంబాన్ని కూడా సరైన రీతిలో చూసుకుంటూ ఇద్దరు కుమారులు ప్రయోజకులై ఇప్పుడు తల్లికి తగ్గ తనయులుగా ఆమె వెనక ఉండి తల్లికి ఆర్థిక సహాయం చేస్తూ ప్రజలకు ఏ అవసరం వచ్చినా ఎవరిని ఆశించకుండా తమ సొంత ఖర్చులతో సహాయం చేయడంలో వారిద్దరు ముందుండి నడిపిస్తున్నారు.





**ఏ సమస్య వచ్చినా ముందడుగు...**

శ్రీనగర్ పంచాయతీలో అందరితో కలిసి మెలిసి ప్రతి క్షణం ప్రజలతో మమేకమై ఇంట్లో సొంత మనిషిలా కష్ట సుఖాలను తెలుసుకుంటూ వారి కష్టం తన కష్టం లాగా భావించి వారింటి ఆడబిడ్డ లాగా ఆదుకుంటున్నారు కొల్లు పద్మ. వర్షాల కారణంగా ఇందిరానగర్ ఇండ్లల్లోకి నీళ్ళు వచ్చి సామాన్లు అన్ని తడిసిపోయి ఉండలేని పరిస్థితిలో మగవారు కూడా వెళ్ళడానికి భయపడి నడుముల లోతు నీళ్ళలో వారికి తోడు నీడగా వెళ్లి వారిని సురక్షిత ప్రాంతాలకు తీసుకెళ్ళి వారికి భోజనం సదుపాయాలు కల్పించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రభుత్వం నుండి ఏ పథకం వచ్చినా అది ప్రజలకు అందేలా చూస్తూ వారికి బాసటగా నిలుస్తున్నారు. ఆమె ఏ పని చేసినా అది ఎంతో ప్రత్యేకత ఉంటుంది అనటంలో సందేహం లేదు. ఎవరికి ఏ కష్టం వస్తే నాకేంటి అని ఊరుకోకుండా కరోనా వైరస్ వల్ల ఇబ్బంది పడే రోజుల్లో పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులకు, వలస కూలీ లకు రోజుకి రెండు వందల మందికి తగ్గకుండా సన్న బియ్యంతో అన్నం, ఆకు కూరలతో పప్పు, సాంబారు, మనిషికి ఒక గుడ్డు స్వయంగా తానే వంట చేసి ప్యాకింగ్ చేసి పంచేవారు. ఎక్కడ వలస కూలీలకు ఆహారం అవసరం అయినా పోలీసు వారు, ఎంపీడీఓ, ఎంఆర్ఓ తనకే ఫోన్ చేసేవారంటే అతిశయోక్తి కాదు. ఉపాధి హామీ కూలీలకు కూడా పండ్లు మజ్జిగ పంపిణీ చేసిన ఘనత ఆమెది. ఒక్క శ్రీనగర్ పంచాయతీలోనే కాదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యంగా మహి ళలకు అండదండగా తనకు తోచిన రీతిలో సహాయం చేస్తూ ప్రతి పండుగకు రంజాన్ అప్పుడు పేద ముస్లిం వాళ్ళకు బట్టలు సేమ్యా చక్కెర మొదలగునవి, క్రిస్మస్ పండుగ అప్పుడు బట్టలు కేక్ లు స్వీట్స్, బతుకమ్మ పండుగ అప్పుడు మహిళలకు పూలు బట్టలు, పంపిణీ సొంత ఖర్చులతో చేస్తున్నారు. తనదైనశైలిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మహిళా నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకున్నారు ఏ ఎన్నికలు వచ్చినా ముందుండి వారు గెలిచే విధంగా ప్రచారం చేస్తారు.



## పదవులకే వన్నె తెచ్చిన కొల్లు పద్మ...

ఆమె సీనియారిటీ చూసి ఆమెను ఎన్నో పదవులు వరించాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, బీసీ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షురాలిగా 2006 లో 2014 లో రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీటీసీ గా 2019 లో



బీఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీటీసీ గా బీ ఫాం ఇచ్చి గెలిపించిన వనమా గారి కుటుంబం ఇప్పుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు ఎంపీటీసీల సంఘం, బీసీ సంక్షేమ సంఘం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండలం నుండి మూడు సార్లు ఏకగ్రీవంగా మండలం అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. తన తోటి ఎంపీటీసీల సమస్యలను రాష్ట్ర న్యాయకత్వానికి వినిపించే గొంతుకగా నిలిచి అంతేకాదు బీసీల హక్కుల సాదనకై వారికి దక్కాల్సిన నిధులు రిజర్వేషన్ల పై క్రుషి చేస్తూ శ్రమిస్తున్నారు. ఏది ఏమైనా ఉన్నది ఉన్నట్లు ఎవరికి భయపడకుండా ముక్కు సూటిగా మాట్లాడే మనస్తత్వం కలిగిన వ్యక్తి. ఇటు రాజకీయంగా రాణిస్తూ కుటుంబ సభ్యులను కూడా సరైన రీతిలో చూసుకుంటూ ఒక మహిళగా కాకుండా ఒక శక్తిగా రాణిస్తున్న ఆమె ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

## అవార్డుల గ్రహీత పద్మంలో వికసించిన పద్మ...



హరితహారంలో సొంత ఖర్చులతో నర్సరీకి వెళ్లి మొక్కలు తెచ్చి నాటి వాటిని సంరక్షించి నందుకు ఆమెకు అప్పుడు ఉన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ ప్రభుత్వం తరపున హరితమిత్ర అవార్డు ఇచ్చారు. ఆమె ఒక శక్తి గా స్త్రీ శక్తి అవార్డు అందుకున్నారు. అంతేకాదు ఇంటర్నేషనల్ మహాత్మా గాంధీ అవార్డు, మథర్ థెరిసా అవార్డు, సేవారత్న అవార్డు, సావిత్రి భాయి పూలె అవార్డు, మహిళా శిరోమణి అవార్డు వంటివి ఆమె కష్టానికి తగ్గ ఫలితంగా ఇలా ఎన్నో అవార్డులు వరించాయి.



